నా? ఇంక నేమున్నది ? స్త్రీరాజ్యయుద్ధతంత్ర మనఁగఁ బున
స్సంధానమంత్రి మనిపించితివే — ఛీ !

డ — ప్రాణప్రియా!

సీ. చిన్నారిజాబిల్లి । జున్నుమీఁగడపాలు
తొఁగలపుప్పొడులతోఁ । దోడుపెట్టి
గండుకోయిలవాలుఁ । గంటికెంపులతాళిఁ
గొందమరాదిల్కము । కక్కనుజేర్చి
సాలిపట్టునఁ బూల । జాలువాలంగాకుఁ
బొడపాముకూసంబు । బొందుగట్టి
చిగురాకుగిన్నెలోఁ । జెంగల్వతెఱ్ఱచేఁ
బొగదేఱుముద్దులఁ । బొగపు బెట్టి

గీ. చెట్టువంగఁ బూయు । శేఫాలికలనుంచుఁ
దోఁకచుక్కతోడఁ । దుడిచి వైచి
మెఱపుతీఁగఁ గుచ్చి । విరిదండగాఁ జేసి
యిచ్చి సౌరభమున । నెగసిపోదు.

చ — (తనలో) అయ్యో అర్థములేని క్రొత్తకవిత్వము కట్టుచున్నాఁడు. వచ్చినట్లున్నది. ఇఁక నోరుమూసికో! నీకవిత్వము చూచి రాజు నీకు సేనాధిపత్య మిచ్చినందుల కాతనికిఁ దగిన ప్రాయశ్చిత్తము చేసినావు. కవి తిన్ననిదారిలోఁ బోయినంతసేపే కాని వంకరదారిలోఁ బడినాఁడనఁగ నందులో మరల మార్గమునవధియుండునా? వేశ్యాపీఠిబడిన కవిశిఖామణి చక్రవర్తికంటె స్వతంత్రుఁడు. భిక్షుకునికంటె దీనుఁడు. పైవిటులను గఱచుటలో వెట్టికుక్కకంటె నున్మత్తుఁడుని వేశ్యచేఁ దిట్టుతినుటలో వేదాంతికంటెను శాంతిమంతుఁడు. వేశ్యలకుఁ గీర్తనలను గృతినిచ్చి వారివెనుకఁ దాళపుటంగునకు సిద్ధపడును. అటునుం

